మృదుస్వభావి కమ్మెట లక్ష్మారెడ్డి

- వర్ధంతి సభలో మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం, రావుల

లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

అమరచింత, ఫిబ్రవరి 27 : మృదుస్వభావి కలిగిన వ్యక్తి కీర్తి శేషులు కమ్మెట లక్ష్మారెడ్డి అని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాటి సీఎం కోట్ల విజయభాస్కర్‌రెడ్డితో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నా ఆయన సామాన్య ప్రజలకు దగ్గరగా ఉండేవాడని గుర్తు చేశారు. గురువారం మండలకేంద్రంలోని లక్ష్మారెడ్డి ప్రథమ వర్ధంతిని భార్య సౌజన్యమ్మ, కుమారుడు కృష్ణకాంత్‌రెడ్డి నివాసంలో నిర్వహించగా మాజీఎమ్మె ల్యేలు చిట్టెం, రావుల, స్వర్ణమ్మ తోపాటు తెలంగాణ మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకా శ్‌రెడ్డి హాజరై కమ్మెట చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కా ర్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్లు గాయిత్రి రవియాదవ్, మంగమ్మ, మాజీ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి రజిని

- న్యాయమూర్తి వి.రజిని

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 27 : నేటి కాలంలో సైబర్ నేరాలు అధికమ వ్తుున్నాయని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు అర్జించాలనే మన అత్యాశను సైబర్ నేరగాళ్లు లాభాలుగా మార్చుకుం టున్నారని అలాంటి వాటిపట్ల అప్రమత్తగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజిని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాలుర మహాత్మా జ్యోతి బఫూలే వెల్ఫేర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాన్యాయ సేవ సంస్థ పనితీరుగురించి, సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో, విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియ జేశారు. బాల్య వివాహాలచట్టం, పోక్సోచట్టం, మోటార్ వెహికిల్ యాక్ట్, కార్మికుల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లార్ట్స్ ఉత్తరయ్య, హెచ్‌ఎం మేఘు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చేవరకు నిరసన ఆగదు

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు

అమరచింత, ఫిబ్రవరి 27 : ఆత్మ కూల్ పురపాలిక పరిధిలోని బాబానగర్‌లోని టీఎన్‌జీవో కార్యాలయం పక్కన గల 20ఫీట్ల రోడ్డును బంగారు వ్యాపారి శ్రీనివాసులు అక్రమంగా కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని కూల్చే వరకు తమ నిరసన కార్యక్రమం కొనసా గిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు వెల్లడించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా చేపడు తున్న అక్రమ నిర్మాణాలను తొల గించి యాజమాని చట్టరీత్య చర్యలు తీసుకోవాలని గురువారం సీపీఐ ఆధ్వర్యంలో ఆత్మకూర్ తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు విజయరాములు, అబ్రహం మాట్లాడుతూ.. రోడ్డును కబ్జాచేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నారని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందో ళన చేపట్టి కమిషనర్, టీపీవోకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసిన చర్యలు తీసు కోవడం లేదని, అంతేకాకుండా ప్రభుత్వ స్థలాలను కబ్జా కాకుండా కాపా డాల్సిన ప్రభుత్వ అధికారులు మామూళ్ల మత్తులో మునుగుతూ పరో క్షంగా అక్రమకట్టడాలకు అండగా నిలుస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు ఆరో పించారు. నిరసనలో సీపీఐ నేతలు సీఎన్ శెట్టి, భాస్కర్, రవీందర్, శ్యాం సుందర్ పలు వ్తుు మహి ళు పాల్గొన్నారు.

ఆడపిల్లలను చిన్నచూపు చూడొద్దు

మాట్లాడుతున్న ఇన్‌చార్జి అదనపు ఎస్పీ ఉమా మహేశ్వరరావు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 27 : ఆడ పిల్లి అనగానే చిన్న చుళు చూడకుండా మగపిల్లలతో సమానంగా స్వేచ్ఛను ఇవ్వాలని డీసీఆర్‌బీ డీఎస్పీ, ఇన్‌చార్జి అదనపు ఎస్పీ ఉమామ హేశ్వరరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయ సమా శే మందిరంలో బేటి బచావో–బేటి పడావో పథకం ప్రారంభించి పదేండ్లు పూర్తయిన సందర్భంగా జిల్లాలోని ఆశ వర్కర్లు, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్స్‌కు మహిళ శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారికత ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఆశ కార్యకర్తలకు, అంగన్‌వాడీ టీచర్లకు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధచట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బాలికల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని దానిని పెంచేవిధంగా ప్రతిఒక్కరూ అందరికి అవగాహన కల్పించాలని చెప్పారు. కార్య క్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, షీటీమ్ ఎస్సై అంజద్, సూపరిండెంట్ అరుంధతి, సీడీపీవోలు లక్ష్మమ్మ, బాలేశ్వరి, హజీరా, సీహెచ్‌ఓ జ్యోతి, భాస్కర్, శ్రీనివాని, సలోమి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ పార్కు ధ్వంసంపై ఫిర్యాదు

పెబ్బేరు, ఫిబ్రవరి 27 : మున్సిపాలిటీలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద నున్న అంబేద్కర్‌విగ్రహదిమ్మెను ధ్వంసం చేయడంపై పట్టణ, మండల అంబేద్కర్ యువజన సంఘాల వారు కలెక్టర్ ఆదర్శసురభికి, అదనపు కలెక్టర్ వెంక ట్రేశ్వర్లకు జిల్లా కేంద్రంలో కలిసి ఫిర్యాదు చేశారు. గురువారం కొందరు ఈ చర్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో మున్సిపల్ పాలకవర్గం అంబేద్కర్‌పార్కును అభివృద్ధి చేసి ఫైబర్ విగ్రహాన్ని ప్రతిష్టించిందని వారు తెలిపారు. ఇటీవల కొందరు ఆ విగ్రహం స్థానంలో కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని నిర్ణయిం చుకొని పార్కులోని శిలాఫలకాన్ని, దిమ్మెను, ఫ్లోరింగు టైల్స్‌ను ధ్వంసం చేశారని వారు చెప్పారు. కార్య క్రమంలో సాయినాథ్, వెంకటేష్, రాజ శేఖర్, సంతోష్, మన్యం, మొగులయ్య, సిద్ధిరా మ్ములు, సురేశ్ పాల్గొన్నారు.

బయోమెట్రిక్ నవీకరించుకోవాలి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 27 : ఆధార్‌కార్డు అన్ని సేవలకు కీలక వైపదిగా మారిందని, ప్రతి జ్కరూ తమ వివరాలు బయో మెట్రిక్ నవీకరిం చుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంక ట్రేశ్వర్లు తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో యూఐడీఏఐ అసిస్టెంట్ మేనేజర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమా శేం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్లు, తాసీల్దార్లు, ఎంపీడీవోలు వెబ్‌ఎక్స్ ద్వారా హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పౌర సేవలు పొందాలంటే ఆధార్ అప్‌డేట్ తప్పనిసరన్నారు. తప్పనిసరిగా బయో మెట్రిక్ అప్‌డేట్ చేయించాలని సూచించారు.

SCHOLARS DEGREE COLLEGE
Nandhi Hills, Wanaparthy, Ph: 9553334769.
(Affiliated to Palamury University)
WANTED LECTURERS
Application are invited from the qualified candidates for the following
Subjects: **Telugu, English, Botany, Zoology, Chemistry, Physics, Mathematics, Computer Science, Commerce, Computers, Economics, Political Science, History.**
Qualification : P.G. in the concerned subject with minimum 55% of marks from any recognised University. Candidates may send their Biodata with Xerox Copies of Certificates on or before 05-03-2025, they will be called for demonstration followed by an interview.
Sd/- Principal / Correspondent

రుణప్రక్రియను వేగవంతం చేయాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 27 : జిల్లాలో ఉపాధి అవకాశాలను పెంపొందిస్తూ, రుణమంజూరు ప్రక్రియ వేగవంతం చేసి ఆర్థికవృద్ధిని సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీవోసీ వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. మార్చి 2న సీఎం రేవంత్‌రెడ్డి వనపర్తి జిల్లాకు రానున్న నేప థ్యంలో ఉద్యోగమేళా, రుణమేళా స్టాల్స్ ఏర్పాట్లపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సన్నాహక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేదిశగా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో విద్యా, గృహ రుణాల మంజూరీ తక్కువగా ఉండడంతో వీటికి గణనీయంగా పెంచేలా బ్యాంకర్లు ప్రణా ళికలు రూపొందించాలని సూచించారు. రుణ పంపిణీలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు రుణాలు త్వరగా మంజూరీ చేయాలని బ్యాంకర్లకు ఆదేశించారు. మార్చి2న సీఎం జిల్లాకు రానుండగా ఉద్యోగమేళా, రుణమేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి1న ఉద్యోగ మేళా నిర్వహించి నిరు ద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేళాకు జిల్లా నుంచి ఎక్కువమంది యువకులు హాజరయ్యేలా విస్తృత ప్రచారం చేయాలని, గ్రామ, మండలస్థాయిలో సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రుణమేళా కోసం బ్యాంకర్లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రుణ మంజూరు లక్ష్యాలు ఇప్పటివరకు మంజూ ర్తెన రూ. 200కోట్ల రుణాల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 2024 నుంచి ఫిబ్రవరి 2025 వరకు మంజూ ర్తెన రుణాలపై పూర్తిస్థాయి నివేదిక రూపొందించి తనకు అందజేయాలన్నారు. రుణ, ఉద్యోగమేళా కోసం ప్రత్యేకంగా స్టాళ్లు ఏర్పాటు చేయనున్నామని వీటిని సీఎం సందర్శించి లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను, ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పొటెన్షియల్ లింకిడ్ క్రెడిట్ ప్లాన్ బుక్ విడుదల చేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి జిల్లా మొత్తం రుణ సామర్థ్యం రూ.57,43,98,43ల క్షుగా అంచనా వేశారన్నారు. వ్యవసాయం కోసం రూ.2,99,856,66 లక్షలు, దీర్ఘకాలిక పెట్టుబడులు, వ్యవసాయ మౌళిక సదుపా యాలకు రూ.1,94,657.34 లక్షలు కేటాయించగా ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.19,284.43 లక్షలుగా రుణ సామర్థ్యాన్ని నిర్ణయించారని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ డ్డి, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, నాబార్డు డీడీఎం మనోహర్ డ్డితో పాటు అధికారులు రామలిం శ్వర గౌడ్ రమేశ్‌బాబు, గోవిందయ్య, వెంక ట్రేశ్వర్లు, షకీలాభాను బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

గద్వాల, ఫిబ్రవరి 27 : ఉపాధి హామీపథకం కింద కేటా యించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచే యాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమా శేం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీపనుల లక్ష్యాలు, లేబర్, టర్న్‌ఓట్, మెటీరియల్ కంపో నెంట్ తదితర వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలానికి ఉపాధి హళు పథకం కింద కేటాయించిన లక్ష్యాలను వేగవంతగా పూర్తి చేయాలన్నారు. గ్రామాలవారీగా ప్రతిరోజూ పర్య వ్షేస్తూ మంజూరు చేసిన ఉపాధి హామీపనులు త్వరితగతిన సకాలంలో పూర్త య్యే లా మండలస్థాయి అధికారులు చొరవ చూపాలని ఆయన తెలిపారు.

పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్‌అ స్సిటెం ట్లు ఇతర అధికారులు సమన్వయంతో పనిచేసి ఉపాధి హళు కూలీల సంఖ్యను పెంచాలన్నారు. కూలీలకు ఎప్పటికప్పుడు వందశాతం చెల్లిం పులు జరగాలన్నారు. ప్రతివారం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచే యాలని, పనుల అమలు తీరును స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. పనుల పురోగతి తగినస్థాయిలో లేకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుం టుకుని హెచ్చరించారు. సమా శేంలో అదనపు క ట్టెర్ నర్సింగరావు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారు..

- రెండు పడ వు మీద ప్రయాణం
- అన ర్హత వేటు భయంతోనే హైడ్రామా
- ఎన్ ఎచ్‌పిఎస్ రంజిత్ కుమార్

గద్వాల అర్బన్, ఫిబ్ర వి 27 : గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో.. జిల్లా ప్రజ లకు తెల పాలి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ ప్రశ్నిం చారు. గురువారం జిల్లా కేంద్రం లోని నడి గడ్డ హక్కుల పోరాట సమితి కార్యా లయంలో విలే కరులతో మాట్లాడుతూ.. గద్వాల ఎమ్మెల్యే గత ఎన్ని క్లో ఏ పార్టీలో గెలిచి ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో.. జిల్లా ప్రజ లకు తెల పాలి సూచిం చారు. గత జూన్ మాసంలో ఎమ్మెల్యే బీఆ ర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విధితమే. నేడు నేను బీఆ ర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేని అన డుపై తీవ్ర స్థాయిలో విమర్శిం చారు. ఎమ్మెల్యే రెండు పడ వు మీద ప్రయాణం చేయడం చాలా విడ్డూ రుగా ఉందని, బీఆ ర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేర డంతో అనర్హత వేటు భయంతో ఉప ఎన్ని కలు వస్తా యని భయంతో నేడు హైడ్రామా చేస్తూ జిల్లా ప్రజ లను మోసం చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్ర మంలో నాయ కులు బచ్చి బాబు, గోవింద్ తది తరులు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు

గోపాల్‌పేట, ఫిబ్రవరి 27 : మండలంలోని పొల్కెపహాడ్ గ్రామానికి చెందిన గుంటి కాశన్న (70) అనారోగ్యంతో మృతి చెందగా, గురువారం మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మాజీఎంపీ టీసీ మంద రత్నకుమారి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట తిరుపతి డ్డి ఉన్నారు.

మద్యంతాగి వాహనాలు నడపరాదు

పాన్‌గల్, ఫిబ్రవరి 27 : మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చ్యలు ఉంటాయని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. వాహనాలు నడుపుతున్న క్రమంలో మద్యం తాగి నడపరాదని, హెల్మెట్, ట్రాఫిక్ రూల్స్ వంటి రోడ్డు నిబంధనలు పాటించాలని కోరారు. ప్రధానంగా మైనర్లు వాహనాలు నడిపితే జైలు శిక్ష ఉంటుందని తెలిపారు.

సీసీ కెమెరాలపై అవగాహన

అమరచింత, ఫిబ్రవరి 27 : సీసీ కెమెరాల ఏర్పాటుతోనే నేరాల నియంత్రణ సాధ్యమ వ్తుుందని అందుకోసం ప్రతి గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకు నేందుకు పోలీసులు నేరాలు జరిగిన తీరున వివరిస్తూ అవగాహన కార్యక్రమాలను చేపడు తున్నారని ఎస్సై సురేశ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ కురుమన్న, గ్రామస్తులు సుధాకర్, రాజు, వెంకటన్న, కుర్మారెడ్డి, పాల్గొన్నారు.

నేడు సీపీఎం విస్తృతస్థాయి సమావేశం

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 27 : సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని నేడు జిల్లా కేంద్రంలోని దాచల క్ష్మయ్య ఫంక్షన్‌హా ల్‌లో నిర్వ హిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజ నేయులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమా శేనికి పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ జాన్‌వెస్లీ ముఖ్య అతిథులుగా హాజర వ్తుున్నారన్నారు. సమావేశానికి జిల్లాలో ఉన్న పార్టీ కార్యదర్శులు, జిల్లా, మండల కమిటీ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొని జిల్లా విస్తృతస్థాయి సమా శేాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 27 : మార్చి 2న సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటనను విజయవంతం చేసేం దుకు తీసుకోవాల్సిన పకడ్బందీ చర్యలు తీసు కోహలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి ఆదేశించారు. గురువారం ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘా ర్తెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి సీఎం సభాస్థలాన్ని, హెలిప్యా డ్‌ు కలెక్టర్ పరిశీలించారు. కేడీఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనకభాగంలో హెలిప్యాడ్ ఏర్పాట్లు, ముందుభాగంలో నిర్వహించనున్న ప్రజాపాలన ప్రతి బాలు బహిరంగ సభకు చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. వారితో పాటు అదనపుకలెక్టర్లు వెంక ట్రేశ్వర్లు, యాదయ్య, ఆర్‌ఆండ్‌బీ కార్యనిర్వాహక ఇంజి నీర్ దేశ్యానాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మార్చి2న నియోజకవర్గంలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవం ర్తెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారని మంత్రి జూపల్లి కృష్ణారా వు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎ మ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంపీ మల్లురవి, ఎ మ్మెల్యే తూడి మేఘా ర్తెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటనకు సంబంధించి బాధితులను కాపాడడం కోసం 11 సంస్థలను రప్పించి బాధి తులను కాపాడే ప్రయత్నం జరుగుతోందన్నారు. సమా శేంలో మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివా గౌడ్, డీసీసీ రాజేంద్రప్రసాద్, ఇతర ప్రజాప్రతిని ధులు ఉన్నారు.

ఏదుల-డిండికి అడ్డుపడకుంటే.. మంత్రి,ఎమ్మెల్యేలు ద్రోహం చేసినట్లే

పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు రాఘువాచారి

సమావేశంలో మాట్లాడుతున్న రాఘవాచారి

వనపర్తి, ఫిబ్రవరి 27 : ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ఎత్తిపోతల పథకానికి మంత్రి జూపల్లి కృష్ణా రావు, కాంగ్రెస్ ఎమ్మె ల్యేలు అడ్డుపడని పక్షంలో ఉమ్మడి పాల మూళు జిల్లా రైతాంగానికి ద్రోహం చేసిన ట్లేనని పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా అధ్య క్షుడు రాఘవాచారి పేర్కొన్నారు. గురువారం పాల మూళు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో వనపర్తిలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కూడా ఇదే ప్రతిపాదనను అప్పట్లో మంత్రిగా ఉన్న జూపల్లి ఈ జిల్లా నుంచి నల్ల గొండకు నీటి తరలింపు ప్రయ త్నాన్ని నిలుపుదల చేయాలని లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా మంత్రిగా ఉన్న జూపల్లి ఉమ్మడి జిల్లా రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసే డిండి ఎత్తిపోతల పథకాన్ని నిలుపుదల చేయించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఏపీలోనే అత్యధిక సాగుభూమి గల జిల్లాగా పేరున్న ఉమ్మడి పాలమూరు భూములకు ఇప్ప టికీ సాగునీరందక బీళ్లు పడ్డాయన్నారు. వీటిని ఆలోచించకుండా కేవలం నల్లగొండ జిల్లా రైతుల ప్రయోజనాల కోసమే అన్నట్లు జిల్లా మంత్రి, ఎమ్మె ల్యేలు మౌనంగా ఉండటం సరికాదన్నారు. ఏదుల–డిండి ఎత్తిపోతల పథకం జీవో నెంబర్11ను ప్రభుత్వం ఉపసంహరించేలా చొరవ తీసు కోహలని ఆయన డిమాండ్ చేశారు.నదీ జలాల విషయంలో అనుభవం ఉన్న నాయకుడు ప్రస్తుత రాష్ట్ర ప్రణా ళిక సంఘం ఉపాధ్య క్షుడు చిన్నారెడ్డి సహితం డిండి ఎత్తిపోతల పథకాన్ని నిలుపుదల చేయించాలని ఆయన కోరారు.

సమావేశంలో వేదిక సభ్యులు వెంకటేశ్,శాంతన్న,ఐనారాయణ, జేఏసీ నాయకులు వేణుగోపాల్, స్వామి, ఏసో ప్తుు తదితరులు పాల్గొన్నారు.

యథావిధిగా కొనసాగించాలి

- కలెక్టర్‌కు ఔట్‌సోర్సింగ్‌ల వినతి

వినతిపత్రం అందజేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

గద్వాల టౌన్, ఫిబ్రవరి 27 : ప్రభుత్వ జిల్లా దవా ఖానలో వివిధ విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో కొనసాగు తున్న తమని యథావిధిగా కొనసాగేలా చూడాలని తెలంగాణ మెడికల్ అండ్‌హెల్త్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోరారు. అందుకు గానూ కలెక్టర్‌కు సంతో ష్ఖు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ డ్డికి, దవా ఖాన సూపరింటెం డెంట్ ఇందిరకు గురువారం యూనియన్ నాయకులు వినతి పత్రాలను అందజేశారు. జిల్లా దవాఖానలో 15 ఏండ్లుగా వివిధ విభాగాల్లో తాము విధులు నిర్వహిస్తున్నామని చెప్పారు. దవాఖాన టీవీవీపీ నుంచి డీఎంఈ పరిధిలోకి వెళ్లడంతో తమ ఉద్యోగాలు ఆగమ్య గోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమని ఉన్నఫలంగా తొలగిస్తే రోడ్డున పడతాయని వాపోయారు. పెండిం గ్‌లో ఉన్న బకాయి వేతనాలు చెల్లించేలా చూడాలని కోరారు. ప్రస్తుతం కొనసాగుతున్న తమని కొనసా గించేలా చర్యలు తీసు కోహలని కోరారు. కార్యక్రమంలో రామకృష్ణ, రవికుమార్, ఫిరోజ్, రహమాన్, ఖలీల్, నరేశ్, రాజావి క్రమ్, పాల్గొన్నారు.

కనుల పండువగా కల్యాణోత్సవం

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

అలంపూర్, ఫిబ్రవరి 27 : అలం పుల్‌లో మహా శివ రాత్రి పర్వదినం పురష్కరిం చుకొని బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయం శిఖర భాగం నుంచి శివస్వా ములు, భక్తులు మధ్యరాత్రి ఆకాశ జ్యోతిని ఎగురవేశారు. జ్యోతిని కన్నులారా చూసిన భక్తులు పరవ శిచిపోయారు. ఓం నమఃశివాయా, శంభో శంకర అంటూ శివనామస్మరణ జపించారు. అంతకుముందు పట్ట ణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలబ్ర హ్మేశ్వర ఆలయంలో రాత్రి 9 గంటల నుంచి యామ పూజలు కొనసాగాయి. మహా శివరాత్రి పర్వదినాన్ని పురష్కరిం చుకుని భక్తులు ఉపవాస దీక్షలో అధిక సంఖ్యలో దర్శిం చుకున్నారు. తెల్లవారు జామున జోగుళాంబ ఆలయం ఎదుట ఆది దంప తుల కల్యా ణాన్ని వైభవో పేతంగా నిర్వహించారు.స్వామి, అమ్మ వార్లు పట్టణ పురవీధుల్లో విహరం శోభాయమానంగా సాగడంతో భక్తులు పరవ శిచి పోయారు. అలం పుల్ క్షేత్రంలో శివ పార్వతుల రథోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.

అన్నదానం..

అమరచింత, ఫిబ్రవరి 27 : మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా ఆత్మ కూల్ పట్ట ణంలోని శివాలయం, బాల బ్రహ్మేశ్వర ఆలయాల వద్ద భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాత బంగారు భాస్కర్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణం

గోపా ర్తేట, ఫిబ్రవరి 27 : మండల ర్తేంద్రంలోని గాజుల కోనేరు రామలింగేశ్వర స్వామి ఆలయఆవర ణంలో గురువారం శివపార్వతుల కల్యాణం రంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు.

నింగికెగుస్తున్న ఆకాశజ్యోతి

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 27 : ఓ వ్యక్తి అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చోటు చేసుకున్నది. రూరల్ పోలీస్టే ష్ ఎస్సై శ్రీకాంత్ వివరాల మేరకు.. మండలంలోని అనంతపురం గ్రామానికి చెందిన ఎరుకలి పవన్ కుమార్ (పరశురాముడు) జేసీబీ డ్రైవర్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ అవసరాల నిమిత్తం అప్పులు చేసి వాటిని కట్టే ప్రయత్నంలో అప్పులు ఇచ్చిన వ్యక్తుల నుంచి అప్పులు కట్టాలని ఒత్తిడి చేయడంతో అప్పుల బాధ తాళలేక గ్రామ సమీపంలోని ఉన్న డంపింగ్‌యార్డు దగ్గర షెడ్డుకు ఉరేసు కొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. అనంతరం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేస